ప్రజాశక్తి

ఆదివారం 9 జులై 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

స్వాధీనం చేసుకున్న గంజాయిని మీడియాకు చూపిస్తున్న ఎస్‌పి మల్లికగర్గ్

అంతర్‌జిల్లా

గంజాయి ముఠా అరెస్టు

- గంజాయిని రవాణా చేసినా, వినియోగించినా చట్టపరంగా కఠినచర్యలు
- ఎస్పీ మలికగర్గ్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

అంతర్‌జిల్లా గంజాయి ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. చీమకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసుపై ఎస్పీ మల్లికాగర్గ్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం విలేకర్ల సమావేశం ఏర్పాటుచేసి.. వివరాలు వెల్లడించారు. వంతల వెంకటరావు, బండారు వీరశేఖర్, ఏ శేఖర్, బింగి యోహాను, గుర్నాథం దుర్గారావు, పాలపర్తి ప్రభుదాసు, కట్టా కోటయ్య, నాగులూరి కమలమ్మ ముఠాగా ఏర్పడ్డారు.

మొదటి ముద్దాయి వెంకటరావుకి ఎక్కువగా ఆర్థిక సమస్యలు ఉన్నట్లు, ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయి తీసుకొని వచ్చి ప్రకాశం, బాపట్ల జిల్లాలలో అమ్ముతున్నట్లు రాబడిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ మలిక గర్గ్ స్వీయ పర్యవేక్షణలో ఒంగోలు డిఎస్పి, వి.నారాయణస్వామిరెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు రూరల్ సీఐ ▶ 2లో

వీధికెక్కుతున్న వివాదం

- బాపట్లలో ప్రధాన కూడళ్లకు పేర్లు పెట్టే విషయంలో ఏకపక్ష నిర్ణయం
- అధికారులు, అధికార పార్టీ నేతల తీరును తప్పుపడుతున్న ప్రతిపక్షాలు

బాపట్లలోని గడియార స్తంభం సెంటర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా కేంద్రమయిన బాపట్లలో పలు కూడళ్లు, రహదారులకు పేర్ల అంశం వివాదాస్పదమవుతోంది. పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో భాగంగా ముఖ్యమైన రహదార్లను విస్తరణ చేశారు. ప్రధానంగా ఇంజనీరింగ్ కళాశాల నుంచి మార్కెట్ యార్డు వరకు రోడ్డ విస్తరణ పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలో పట్టణంలో కూడళ్ల అభివృద్ధితో పాటు వాటికి నేతల పేర్లు పెట్టడం, విగ్రహాల ఏర్పాట్ల గురించి పురపాలక అధికారులు కసరత్తు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో బాపట్ల మన్సిపల్ కమిషనర్ రాజకీయ పార్టీల నేతలతో శుక్రవారం సమావేశం జరిపారు. అయితే అందరి నుంచి ప్రజాభిప్రాయ సేకరణ జరిపిన అనంతరం ఒక నిర్ణయం తీసుకోవడం కాకుండా ముందుగానే ప్రతిపాదనలు సిద్ధం చేసి వాటిని అమలు చేసే ముందు తెలియజేస్తున్నట్లు నేతలకు చెప్పారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పట్టణంలోని రహదార్లకు, జంక్షన్‌లకు ఎవరి పేరు పెడుతున్నారో వివరించారు. పట్టణంలోని రహదారుల్లో ఉన్న విగ్రహాలను తొలగించడం నేతల విగ్రహాలను ఎవరివి ఎక్కడ పెట్టాలో వివరించారు. సూచనలు మాత్రమే చెయ్యండి నిర్ణయాల గురించి తమకు వదిలేయండి అన్నట్లుగా చెప్పడం వివాదాస్పదమైంది. ప్రధానంగా కొత్త బస్టాండ్ వద్ద ఉన్న చీలు రోడ్డు ప్రాంతానికి కోన ప్రభాకరరావు కూడలిగా ఏర్పాటు చేయడం అక్కడ ఆయన విగ్రహం ఏర్పాటు అంశంపై వివాదం చెలరేగింది. ఈ సెంటర్‌లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహం పెట్టాలని, వేగేశన ఫౌండేషన్ ద్వారా మొత్తం ఖర్చు భరిస్తామని టిడిపి నేతలు చెబుతున్నారు. చీలు రోడ్డులో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర రెడ్డి విగ్రహం ఏర్పాటు అంశాన్ని తాము గతంలోనే ప్రతిపాదించామని మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి వెల్లడించారు. పేద ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన చివుకుల శేషశాస్త్రి పేరును చీలు రోడ్డు సెంటర్‌కు పెట్టాలని వామ పక్ష పార్టీల నేతలు కోరుతున్నారు. కాగా రూ.వందల కోట్ల ఆస్తులను దానం చేసిన పెరం గరుడా చలం నాయుడు సర్కిల్‌గా చీలురోడ్డుకు నామకరణ చేయడంతో పాటు, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జనసేన, కాంగ్రెస్ పార్టీల నేతలు కోరుతున్నారు. ఇలా ఒక్క కూడలి, విగ్రహం ఏర్పాటులో బిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాగే పట్టణంలోని పలు కూడళ్ళకు పేర్లు, విగ్రహాల ఏర్పాటు విషయమై రాజకీయ పార్టీల నేతలు, అధికారుల మధ్య విభిన్నమైన వాదనలు వక్తమయ్యాయి. శని వారం పట్టణంలోని పలు రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నేతలు ఈ అంశంపై అధికార పార్టీ నేతల, అధికారుల వైఖరిని తప్పుపట్టారు. ప్రజాభిప్రాయాలకు భిన్నంగా నిర్ణయాలు తగదన్నారు.

కమిషనర్ వ్యాఖ్యలకు ఖండన

బాపట్ల పట్టణంలో ప్రసిద్ధి గాంచిన జంక్షన్‌ల పేర్లు, విగ్రహాలు మారుస్తామని వ్యాఖ్యానించిన బాపట్ల మున్సిపల్ కమిషనర్ తీరును బాపట్ల నియోజకవర్గ ▶ 2లో

రూరల్ ఎస్ఐ వెంకటప్రసాద్ సస్పెన్షన్!

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల రూరల్ ఎస్ఐ వెంకటప్రసాద్‌ను వివిధ కారణాలతో సస్పెండ్ చేసినట్లు జిల్లా ఎస్పీ కార్యాలయ వర్గాలు శనివారం తెలిపాయి. గత రెండేళ్లుగా రూరల్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వెంకట ప్రసాద్ ఇటీవల జరిగిన పలు పరిణామాలపై ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. బాపట్ల మండలం చుం డూరు పల్లిలో ఇటీవల జరిగిన ఓ కేసుకు సంబంధించి వెంకట ప్రసాద్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిసింది. రెండు రోజుల్లో రూరల్‌కు ఎస్సైని నియమించనున్నట్లు సమాచారం.

జిపిఎస్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి

ఎపి సిపిఎస్ ఈఏప ధర్నా ▲ పేజీ

ప్రాజెక్టును పరిశీలిస్తున్న నాయకులు

రైతు సంక్షేమానికి పెద్దపీట

- కలెక్టర్ రంజిత్‌బాషా
- అగ్రికల్చర్ టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం

అగ్రికల్చర్ టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి వేటపాలెం

రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కలెక్టర్ రంజిత్‌బాషా తెలిపారు. శనివారం వేటపాలెం మండలం, దేశాయిపేట పంచాయతీ పరిధిలోని చీరాల వ్యవ సాయ మార్కెట్ యార్డ్ వద్ద అగ్రికల్చర్ టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో కలెక్టర్ రంజిత్‌భాషా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. రైతులకు సంబంధించి ఆక్వాకల్చర్ అగ్రికల్చర్ నేల సారవంతమై.. టెస్టులు నిర్వహించడానికి రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. బాపట్ల జిల్లాలో తీర ప్రాంతం, నదీ పరివాహకం, గ్రానైట్ ఇలా మూడు రంగాలకు సంబంధించిన ప్రజలు ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతాంగానికి మేలుకు చేకూరే విధంగా నియోజకవర్గం టెస్టింగ్ ల్యాబ్‌లను అందుబాటులోకి తీసు కొచ్చారన్నారు. ఎమ్మెల్యే కరణం బలరామకష్ణమూర్తి మాట్లాడుతూ రైతు దినోత్సవాన్ని రాష్ట్రంలో పం డుగలాగా జగన్మోహన్‌రెడ్డి నిర్వ హిస్తున్నారని అన్నారు. 97 లక్షల రూపాయలతో అగ్రికల్చర్ టెస్టింగ్ ల్యాబ్ నిర్మాణం చేపట్టినట్లు తెలి పారు. కార్యక్రమంలో చీరాల వైయ స్సార్ నియోజకవర్గ ఇన్చార్జి మనం వెంకటేష్‌బాబు, ఆర్డీవో సరోజినీ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి హనుమంత రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి సురేష్, జిల్లా ట్రైనింగ్ కోఆర్డినేటర్ విజయనిర్మల, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వేటపాలెం మండలం ఆర్.బి.కె చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, చీరాల మండలం ఆర్‌బికే చైర్మన్ కావూరి రమణారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, ఏవో సుమతి, మాజీ ఎంపీపీ చల్ల జనార్ధన్, లేళ్ల శ్రీధర్, కట్టా గంగయ్య, దంతం మంతు, సుబ్బారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

రైతు సమస్యలు పట్టని ప్రభుత్వం

- కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు
- మల్లవరం గుండ్లకమ్మ ప్రాజెక్టును పరిశీలించిన నేతలు

ప్రజాశక్తి-మద్దిపాడు

వైసీపీ ప్రభుత్వానికి రైతుల సమస్యలు పట్టడం లేదని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు విమర్శించారు. మండల పరిధిలోని మల్లవరం గుండ్లకమ్మ ప్రాజెక్టును రాష్ట్ర బందం శనివారం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గేట్లు దెబ్బతిని ఏడాది దాటుతున్నా.. ఇంతవరకు వాటిని సరిచేయలేదన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని.. పంటలు సాగు చేయాలా..వద్దా.. అన్న సందేహంలో రైతులు ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులకు ఎలాంటి భరోసా ఇవ్వటం లేదన్నారు. ఇప్పటికైనా గేట్లకు మరమ్మతులు చేసి రైతులకు సాగు చేసుకునేందుకు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. పరిశీలించిన వారిలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాధాకష్ణ, జిల్లా కార్యదర్శి బాలకోటయ్య, సిపిఎం మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, వత్తిదారుల సంఘం నాయకులు తిరుపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు, కనపర్తి సుబ్బారావు, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

'స్కూల్' లీడర్ల ప్రమాణ స్వీకారోత్సవం

ప్రజాశక్తి-రేపల్లె

విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలని నగరం గవర్నమెంట్ హాస్పిటల్ ముఖ్య వైద్యులు ఏ సురేంద్రనాథ్ అన్నారు. రేపల్లె పట్టణంలోని మౌంట్ ఫోర్ట్ స్కూల్ పాఠశాల క్యాబినెట్ లీడర్ల ప్రమాణ స్వీకారోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ సురేంద్రనాథ్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నేరాలు తల్లిదండ్రులు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. భారతదేశంలో విభిన్న మతాలు ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వం లాగా అందరూ అందరూ కలిసి చదువుకోవాలని అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. పాఠశాలలో వివిధ నృత్యాల్లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి నాయకత్వ లక్షణాలను కలిగి దేశానికి మంచి నాయకులుగా ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు. విద్యార్థులలో పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు పెరిగేలా వారిని నాలుగు గ్రూపులుగా విభజించి వారికి వివిధ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ దేశాన్ని సరైన మార్గంలో నడిపించేది నిజమైన నాయకులే అని, కావున విద్యార్థులు మంచి నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్‌ఫాస్ట్, పిరమిడ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ జాన్‌పాల్ పాల్గొని జయప్రదం చేశారు.

నేడు చేతి రాతలో శిక్షణ

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

బాలల విద్య, వైజ్ఞానిక వేదిక ఆధ్వర్యంలో ఇంకొల్లు మండలం గంగవరం గ్రామంలో ఉచిత చేతి రాతలో శిక్షణ ఆదివారం ప్రారంభం కానుంది. ఇక్కడి కళ్యాణ మండపం ఆవరణలో ఈ నెల 9వ తేదీ శిక్షణ ఇవ్వనున్నారు.

'వీధి'కెక్కుతున్న వివాదం

(మొదటిపేజీ తరువాయి)

తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ ఖండించారు. తక్షణమే అలాంటి చర్యలు ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. చీలు రోడ్డుకు కోన ప్రభాకర్ సర్కిల్ గా నామకరణం చేస్తామని, గడియార స్తంభం సెంటర్ పేరు మారుస్తామని, అదేవిధంగా పట్టణంలో ఉన్న విగ్రహాలను మార్చి కోన ప్రభాకర్ విగ్రహం పెడతామని, తూర్పు సత్రం, పాత బస్టాండ్‌లకి నూతన నామకరణం చేస్తామని మున్సిపల్ కమిషనర్ అనడం సరికాదన్నారు. బాపట్ల పట్టణ అభివృద్ధి కోసం తన సొంత ఆస్తులు ఇచ్చిన పేరం గరుడాచలం నాయుడుని అవమానించేలా తూర్పు సత్రం పేరు మార్చాలని అనుకోవడం మూర్ఖత్వమన్నారు. మంచికి మారుపేరు, దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహం పెట్టాలి అన్న ఆలోచన రాకపోవడం శోచనీయమన్నారు. అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేస్తే స్వాగతిస్తామని, విగ్రహ ఏర్పాటుకు ఎంత ఖర్చు అయినా సరే వేగేశన ఫౌండేషన్ ద్వారా పెట్టుకుంటామని తెలిపారు. తక్షణమే మున్సిపాలిటీ వారు ఈ చర్యలను ఉపసంహరించుకోకపోతే అన్ని పార్టీల మద్దతుతో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

గంజాయి ముఠా అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

వి.శ్రీనివాసరెడ్డి, చీమకుర్తి, ఎస్ఐ జి.రామిరెడ్డి మర్రిచెట్లపాలెం గ్రామ పరిధిలో తనిఖీలు నిర్వహించారు. గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ఏడు మంది ముద్దాయిలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 21 కేజీల గంజాయిని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ఇంకా అరెస్టు చేయవలసిన ముద్దాయిలు కొంతమంది ఉన్నారన్నారు. జిల్లాలో గంజాయి రవాణా చేసిన, అమ్మిన, సేవించినా కఠిన చర్యలు కుంటామని, గంజాయికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112కు లేదా పోలీసు వాట్సాప్ నంబరు 9121102266 కు సమాచారాన్ని అందించాలని తెలిపారు. అక్రమంగా గంజాయి అమ్ముతున్న వారిని పట్టుకొని.. గంజాయిను స్వాధీనం చేసుకోవడంలో కృషి చేసిన ఒంగోలు డిఎస్పి వి.నారాయణస్వామిరెడ్డి, ఒంగోలు రూరల్ సీఐ వి.శ్రీనివాసరెడ్డి, చీమకుర్తి ఎస్ఐ జి.రామిరెడ్డి, సంతనూతలపాడు ఎస్ఐ వి.ఆంజనేయులు, మద్దిపాడు ఎస్ఐ బి.శ్రీకాంత్, హెచ్‌సి.వెంకట్రావు, పీసీఎస్ జనార్దన్, రాఘవ, రాము, హోంగార్డు రవిరెడ్డిలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రెస్‌మీట్‌లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)కె.నాగేశ్వరరావు ఒంగోలు డిఎస్‌పి నారాయణస్వామిరెడ్డి పాల్గొన్నారు.

కంటి పరీక్షలలో అలసత్వం వద్దు: డాక్టర్ అమృతపాణి

ప్రజాశక్తి-చీరాల

కంటి సమస్యలు తలెత్తిన నేపథ్యంలో కంటి వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, అలసత్వం వహించవద్దని వైసిపి రాష్ట్ర కార్యదర్శి, అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ చైర్మన్, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ వరకూటి అమృతపాణి అన్నారు. అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ ప్రాంగణంలో డాక్టర్ వి అమృతపాణి ఆధ్వర్యంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ వరికూటి భరత్ పర్యవేక్షణలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో డాక్టర్ వి అమృతపాణి, డాక్టర్ శ్వేత నారాయణ, డాక్టర్ సుభాషిని, డాక్టర్ టి కుమార్ లు హాజరై కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి చీరాల చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి భారీగా పేషెంట్లు తరలివచ్చారు. కంటి వ్యాధితో బాధపడుతున్న బాధితులకు ఉచితంగా వైద్యులు పరీక్షలు నిర్వహించి,ఆయా సంబంధించి కంటి వ్యాధులతో బాధపడుతున్న పేషెంట్లకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.తొలుత వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు ఘన నివాళులర్పించి, అనంతరం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఈపురుపాలెం చేనేత నాయకులు దామర్ల శ్రీకృష్ణ, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు, వైసిపి సీనియర్ నాయకులు దేవరపల్లి కుమార్ బాబు, కో ఆప్షన్స్ సభ్యులు కబీర్, అంబేద్కర్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు జాన్ చిరంజీవి, తోటవారిపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నబాబు, గోసాల అశోక్, గ్యార చిన్న, రమేష్, గుర్రముచ్చు దాసు, కంకణాల నాని, జమీర్, నరేష్, కొప్పుల వాసు, బుర్రావారిపాలెం చంద్ర యాదవ్, యేసు రత్నం, అమృతపాణి యువసేన సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



వైఎస్ఆర్‌కు నివాళి అర్పిస్తున్న దృశ్యం

యువత క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి-నిజాంపట్నం

యువత క్రీడల్లో రాణించాలని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు అన్నారు. మండలంలోని కొత్తపాలెం గ్రామంలోని నక్షత్రనగర్‌లో ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు ఆశీస్సులతో నిర్వహించిన మోపిదేవి రాజీవ్ మెగా క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో నక్షత్రనగర్ వర్సెస్ కొత్తపాలెం జట్లు తలబడగా నక్షత్రనగర్ జట్టు విజేతగా నిలిచారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు విజేతగా నిలిచిన జట్టుకు మొదటి బహుమతి రూ.50 వేలు షీల్డ్, రెండో బహుమతి రూ.30 వేలు షీల్డ్, మూడవ బహుమతి రూ.20 వేలు షీల్డ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువతకు క్రీడలు ఎంతో అవసరమని, భవిష్యత్‌లో ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను తేలిగ్గా తీసుకొని స్నేహభావంతో మెలగాలని సూచించారు. రానున్న రోజుల్లో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొక్కిలిగడ్డ రవి, ఎంపీటీసీలు గోపాలకృష్ణ, ఎల్ఎస్ఆర్, గ్రామ పెద్దలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I Y KASHAMMA Mother of Army No.2692368K, Rank No.HAVALDAR, YELLAMPALLI VENKATESWARLU, Presently residing at Door No.1-203--D-95-C-5-F, Arunodaya School Road, Bhagat Singh Colony, Markapur Town, Prakasam District,(A.P.,)-523316, have changed my name from Y KASHAMMA to YELLAMPALLI KASAMMA due tovariation of my name in the Army and Civil Documents vide affidavit sworn before public notary dated 05.07.2023

CHANGE OF NAME

I Y KOTAIAH Father of Army No.2692368K, Rank No.HAVALDAR, YELLAMPALLI VENKATESWARLU, Presently residing at Door No.1-203--D-95-C-5-F, Arunodaya School Road, Bhagat Singh Colony, Markapur Town, Prakasam District,(A.P.,)-523316, have changed my name from Y KOTAIAH to YELLAMPALLI PEDDA KOTAIAH due tovariation of my name in the Army and Civil Documents vide affidavit sworn before public notary dated 05.07.2023

CHANGE OF NAME

I Y LAKSHIMI DEVI wife of Army No.2692368K, Rank No.HAVALDAR, YELLAMPALLI VENKATESWARLU, Presently residing at Door No.1-203--D-95-C-5-F, Arunodaya School Road, Bhagat Singh Colony, Markapur Town, Prakasam District,(A.P.,)-523316, have changed my name from Y LAKSHIMI DEVI to YELLAMPALLI LAKSHMI DEVI due tovariation of my name in the Army and Civil Documents vide affidavit sworn before public notary dated 05.07.2023

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం:01/2022
ఇన్
ఓ.ఎస్.నెం:177/2005
చీతిరాల వెంకటేశ్వర్లు ...డి.హెచ్.ఆర్.
వర్సెస్
వెన్నా కొండారెడ్డి అలియాస్ కొండయ్య ...జె.డి.ఆర్
టు,
వెన్నా కొండారెడ్డి అలియాస్ కొండయ్య, తండ్రి రామయ్య, గొట్లగట్టు గ్రామం కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.
నోటీసు అండర్ ఆర్డర్ 21 రూల్ 22 ఆఫ్ సిపిసి
పై నెంబరు డి.హెచ్.ఆర్ మీ తాలూకు ఇ.పి. షెడ్యూలు ఆస్తిని వేలం కోరి అమలు దరఖాస్తు ను దాఖలు చేసి నందున మీకు రూల్ 22 నోటీసు జారీ నిమిత్తం తేదీ: 24-07-2023నకు వాయిదా కలదు. సదరు తేదీన ఉదయం 10.30 గంటలకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియ పరచ వలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలుసుకొనవలెను.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ: 24-07-2023 ఇట్లు
తాటికొండ రామమోహన్‌రావు,
డి.హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9885636729.

ఒంగోలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA No : 183/2021
in
OS No : 956/2019
వేములపల్లి రామకృష్ణప్రసాద్ ... పిటిషనరు
మరియు
బిరుదరాజు వెంకటసుబ్బయ్య (డైడ్) వగైరాలు .... రెస్పాండెంట్లు
టు
ఆర్5)
బిరుద రాజు ఫణి,డాటర్ ఆఫ్ వెంకటసుబ్బయ్య, నివాసం Door 37-1-408(63), 4th లైన్, నియర్ పార్క్ భాగ్యనగర్, ఒంగోలు టౌన్,
పైనెంబర్ IAలో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ ముట్టనందున కోర్టు వారు మీ నోటీస్ నిమిత్తం వాయిదా తేదీ : 28-07-2023 కి అయినది. కావున ఆరోజు ఉదయం 10:30 కి పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరపడి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానము చేయబడునని తెలియ జేయడమైనది
// కోర్టు వారి అనుమతితో //
వాయిదా తేదీ : 28.07.2023
ఒంగోలు
తేదీ : 08-07-2023
M.గంగాధరరావు
K.శివప్రసాదరావు
పిటిషనర్ తరపు న్యాయవాదులు, ఒంగోలు.

ఒంగోలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA No:182/2021
in
OS No :956/2019
వేములపల్లి రామకృష్ణ ప్రసాద్ ...పిటిషనరు
మరియు
బిరుదరాజు వెంకటసుబ్బయ్య (డైడ్) వగైరాలు .... రెస్పాండెంట్లు
టు
ఆర్5)
బిరుద రాజు ఫణి,డాటర్ ఆఫ్ వెంకటసుబ్బయ్య, నివాసం Door 37-1-408(63), 4th లైన్, నియర్ పార్క్ భాగ్యనగర్, ఒంగోలు టౌన్,
పైనెంబర్ IA లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ ముట్టనందున కోర్టు వారు మీ నోటీస్ నిమిత్తం వాయిదా తేదీ : 28-07-2023 కి అయినది. కావున ఆరోజు ఉదయం 10:30 కి పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరపడి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు లేనియెడల మీ పరోక్షమున కేసుతీర్మానము చేయబడునని తెలియ జేయడమైనది
// కోర్టు వారి అనుమతితో //
వాయిదా తేదీ : 28.07.2023
ఒంగోలు
తేదీ : 08-07-2023
M.గంగాధరరావు
K.శివప్రసాదరావు
పిటిషనర్ తరపు న్యాయవాదులు, ఒంగోలు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి:28/2018
ఇన్
ఓ.ఎస్.నెం:71/2014
చీతిరాల సుబ్బరత్నం ... డి.హెచ్.ఆర్
వర్సెస్
పొలసాని వెంకటనారాయణ ...జె.డి.ఆర్
వేలం ప్రకటన
పై నెంబరు అమలు దరఖాస్తు బాకీని రాబట్టు కొనుటకు గాను పై నెంబర్ జెడిఆర్‌కు హక్కు స్వాధీనం గల ఈ క్రింది షెడ్యూలు దాఖలాస్తిని శ్రీ కోర్టువారి ఎదుట తేదీ: 24-07-2023 ఉదయంగం 10:30 ని.నుండి సాయంత్రం 5:00 గంటల లోగా బహిరంగ వేలం వేయబడును. పాడదలచిన వారు కోర్టు షరతుల ప్రకారం వేలంలో పాల్గొనవచ్చును.
షెడ్యూలు
ప్రకాశం జిల్లా, పొదిలి సబ్ రిజిస్ట్రారు, కొనకనమిట్ల మండలం, గొట్లగట్టు గ్రామ సర్వే నెం: 380/4, య.2-14 సెంట్లు మెట్ట భూమి హద్దులు:-
తూర్పు : పొదిలి తిరుపతయ్య గారి భూమి.
దక్షిణం : దొంతిరెడ్డి కాశీ రెడ్డి గారి భూమి.
పడమర : పొదిలి వెంకట నారాయణ గారి భూమి.
ఉత్తరము : దొంతిరెడ్డి బాలకృష్ణారెడ్డి మరియు ఇతరుల భూములు
డి.హెచ్.ఆర్ విలువ : రూ.50,000/-
అమీనా విలువ : రూ.1,00,000/-
వేలం తేదీ : 24-07-2023.
ఫర్దర్ హియరింగ్ తేదీ : 01-08-2023.
తాటికొండ రామమోహన్‌రావు, బి.ఏ,బి.ఎల్.
అడ్వకేట్, పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్:9885636729

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్ నెం.565/2017
రాచుటి కృష్ణప్రసాద్ తండ్రి గురుస్వామి వయస్సు: 38సం॥లు హిందూ, బలిజ, ఆర్మీ,ఆర్/ఓ. 6వ వార్డు, డోర్.నెం.6-14-55/1 గిద్దలూరు టౌన్ మరియు మండలం, ప్రకాశంజిల్లా .... వాది
వర్సెస్
షేక్.ఖాజామొహిద్దీన్ చనిపోతే ఆయన వారసులు
1.షేక్.రహీమున్నిసా, 2.షేక్.నూర్జాహాన్, 3.షేక్.నసీమా, 4.షేక్.నాయబ్ ......ప్రతివాదులు
టు
1.షేక్.రహీమున్నిసా భర్త పక్రుద్దీన్(లేట్), వయస్సు:65సం॥లు, ముస్లిం, గృహిణి
2.షేక్.నూర్జాహాన్ భర్త ఖాజామొహిద్దీన్(లేట్), వయస్సు:40సం॥లు, ముస్లిం, గృహిణి
3.షేక్.నసీమా తండ్రి ఖాజామొహిద్దీన్(లేట్), వయస్సు:24సం॥లు, ముస్లిం, స్టూడెంట్
4.షేక్.నాయబ్ తండ్రి ఖాజామొహిద్దీన్(లేట్), వయస్సు:22సం॥లు, ముస్లిం, స్టూడెంట్
పై వారందరు ఆర్/ఓ 9వ బ్లాక్, 3వ వార్డు, నాయక్ స్ట్రీట్, గిద్దలూరు టౌన్& మండలం, ప్రకాశం జిల్లా.
పై నెంబరు దావాలోని వాది దావా బాకీ రాగోరి ప్రతివాదులు అయిన మీపైన దావా దాఖలు చేసియున్నారు. శ్రీ కోర్టు వారు మీరు హాజరగుటకు వాయిదా తేది:10-07-2023. ఆరోజు ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు దావా తీర్మాణం చేయుదరని తెలియజేయడమైనది.
// శ్రీ కోర్టు వారి అనుమతిన //
ఇట్లు
గిద్దలూరు భూపని వెంకటేశ్వరరావు
తేది: 09-07-2023 ఎం.ఎ.బి.ఎల్
వాది తరపు అడ్వకేటు, గిద్దలూరు.
సెల్ నెం : 9866008671

అడ్మిషన్ల దరువు.. అనుమతులు కరువు

ప్రభుత్వ పర్మిషన్ లేని బాపట్ల భాష్యం ప్రైవేట్ పాఠశాల ● అయినా ఆగని అడ్మిషన్లు ● చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి-బాపట్ల

అనుమతుల్లేని బాపట్ల భాష్యం ప్రైవేటు స్కూల్లో అడ్మిషన్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. అయినా విద్యాశాఖ చోద్యం చూస్తోంది. జిల్లా కేంద్రమైన బాపట్లలో నూతన భాష్యం స్కూల్లో విద్యార్థులను చేర్చుకొని వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని బాపట్ల ప్రైవేటు పాఠశాలల సంఘం ఆరోపిస్తోంది. బాపట్ల భాష్యం స్కూలుకు అనుమతులు లేవని బహిరంగంగా ప్రకటించినప్పటికీ అడ్మిషన్లు నమోదు ఇక్కడ ఆగడం లేదు. ఇప్పటికే వందల సంఖ్యలో అడ్మిషన్లు పూర్తి చేసినట్లు సమాచారం. బాపట్ల-జమ్ములపాలెం రోడ్డు ఎమ్మెస్సార్ కళ్యాణ మండపం సమీపంలో పాఠశాల కోసం నూతన భవనాన్ని అద్దెకు తీసుకొని పాఠశాల ఏర్పాట్లకు సన్నహాలు చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు వారాలు కావస్తోంది. అయితే భాష్యం విద్యా సంస్థ అనుమతులు లేకుండానే విద్యార్థులను చేర్చుకోవడం విద్యాశాఖ నిబంధనలను అతిక్రమించడమేననే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. బాపట్ల భాష్యం స్కూలుకు అనుమతులు ఉన్నాయని విద్యార్థులు, తల్లిదండ్రులు అడ్మిషన్ల కోసం క్యూ కడుతున్నారు. అయితే భాష్యం స్కూల్‌కు అనుమతులు లేవన్న సంగతి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియకపోవడం గమనార్హం. విద్యార్థులు తల్లిదండ్రులకు దీనిపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఇక్కడ జరుగుతున్న అడ్మిషన్లను నిలిపివేయాల్సిన అవసరం ఉంది. భాష్యం స్కూలుకు అనుమతులు లేవని ముందస్తుగా విద్యాశాఖ ప్రకటించింది. విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి భాష్యం

బాపట్ల భాష్యం స్కూలు కరపత్రం

స్కూలు సిబ్బంది, యాజమాన్యం స్కూల్లో విద్యార్థులను చేర్చుకుంటున్నట్లు చెబుతున్నారు. ప్రత్యేక సిబ్బంది నియామకం ద్వారా ఇంటింటికీ తిప్పి అడ్మిషన్లను పూర్తి చేసుకున్నారు. అనుమతులు లేకపోయినా కరపత్రాలు పంచుతూ తమ పాఠశాలలోనే పిల్లల్ని చేర్చాలని కోరుతూ విస్తృత ప్రచారం చేశారు. ఇప్పటికే కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తూనే ఉన్నారు. భాష్యం లిటిల్ ఛాంప్స్, భాష్యం ఒలంపియాడ్ ప్రోగ్రాం, బిఐటి, మేడి ఎయిమ్స్ అనే అనుమతుల్లేని పేర్లతో తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నారు. అయితే అనుమతులు లేని భాష్యం స్కూల్లో జరుగుతున్న అడ్మిషన్లను నిలువరించాలని బాపట్ల ప్రైవేటు విద్యాసంస్థల అసోసియేషన్ నాయకులు డిఈఓకు వినతిపత్రం సమర్పించారు. అనుమతుల్లేని భాష్యం స్కూల్లో అడ్మిషన్లు జరుగుతుంటే అన్ని అనుమతులున్న కొన్ని పాఠశాలలకు ఇబ్బందికరంగా మారుతుందని వారు డిఈఓ దృష్టికి తీసుకెళ్లారు.

బాపట్ల భాష్యం స్కూల్‌కు ఎటువంటి అనుమతులు లేవు: ఎంఈఓ నిరంజన్..

బాపట్లలో నూతనంగా ఏర్పాటు చేస్తున్నామని చెప్తున్న భాష్యం విద్యాసంస్థలకు విద్యా శాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేవని బాపట్ల ఎంఈఓ ఎస్ నిరంజన్ నిర్ధారించారు. బాపట్లలో భాష్యం విద్యాసంస్థల ఏర్పాటు అనుమతులపై సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న ప్రచారంపై నిరంజన్ వివరణ ఇచ్చారు. భాష్యం విద్యా సంస్థకు ఇప్పటివరకు అనుమతులు లేవన్నారు. అనధికారికంగా పాఠశాలలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని ఎంఇఒ నిరంజన్ హెచ్చరించారు.

కంటి శుక్లముల ఆపరేషన్లు చేయించుకున్న వారిని పరీక్షిస్తున్న వైద్యుడు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-పంగులూరు

రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో కంటి శుక్లముల ఆపరేషన్లు చేయించుకున్న వారికి శనివారం కళ్లజోళ్లు పంపిణీ చేసినట్టు, క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత జూన్ నెల 10వ తేదీన రోటరీ క్లబ్ ద్వారా కంటి శుక్లముల ఆపరేషన్లు చేయించారు. ఆపరేషన్లు చేసి నెల రోజులు అవుతున్న సందర్భంగా, వారికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ప్రముఖ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ ఎల్లారెడ్డి ఆపరేషన్ చేయించుకున్న వారికి పరీక్షలు నిర్వహించారు. 75 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేసినట్టు వీర రాఘవయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు అధ్యక్షులు కరణం హనుమంతరావు, మాజీ అధ్యక్షులు పెంట్యాల జగదీశ్వరరావు, రొటేరియన్స్ డాక్టర్ బత్తులు వీరనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి సుబ్బారావు, బాచిన వెంకట రామారావు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

తానా సభకు సుందరరావుకు ఆహ్వానం

ప్రజాశక్తి-చీరాల



అమెరికాలోని ఫిలడెల్ఫియా నగరంలో జరుగనున్న 23వ తానా మహాసభల్లో చీరాల ప్రాంతవాసి ప్రముఖ కవి డాక్టర్ బీరం సుందరరావు తానా మహా సభల్లో తన స్వరాన్ని వినిపించ నున్నారు. ఈ మేరకు తానా మహాసభల కార్యవర్గం నుంచి బీరం సుందరరావుకు ఆహ్వానం అందింది. ఆదివారం సాయంత్రం వాసిరెడ్డి నవీన్ అధ్యక్షతన జరిగే మహాసభలో తెలుగు సాహిత్యంలో యువ స్వరాలు అంశంపై సుందర్రావు ప్రసంగించనున్నారు. అదేవిధంగా తానా పాఠశాల విద్యార్థులు నిర్వహించే ఆత్మీయ సమావేశాలను ప్రత్యేక అతిథిగా సుందర రావు ప్రసంగించనున్నారు. సుందర్‌రావుకు పలువురు అభినందనలు తెలిపారు.

వేమూరు మార్కెట్ యార్డులో అగ్రిటెక్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-భట్టిప్రోలు(వేమూరు)

నియోజకవర్గ కేంద్రం వేమూరు మార్కెట్ యార్డులో శనివారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున ఇంటిగ్రేటెడ్ అగ్రిటెక్ లాబ్‌ను ప్రారంభించారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో లాబ్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ఈ లాబ్ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అన్నివిధాలా ఉపయోగపడే పథకాలు చేపడుతున్నారన్నారు. గతంలో పంట నష్టం జరిగితే ఏడాదికో రెండేళ్లకు నష్టపరిహారం అందేదని, నేడు అలాంటి పరిస్థితి లేకుండా ఎప్పుడు నష్టం జరిగితే అప్పుడే రైతులకు నష్టపరిహారం, పంట బీమా అందజేయబడుతుందన్నారు. అలాగే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించి వారికి కూడా రైతుభరోసా, నష్ఠపరిహారం, భీమాను అందిస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, భట్టిప్రోలు ఎంపిపి డివి లలితకుమారి, వేమూరు, భట్టిప్రోలు జెడ్పిటిసిలు గాజుల హేమలత, టి ఉదయ్‌భాస్కరి, నాయకులు గాజుల భాను ప్రకాష్, మోహన్, చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోల సంఘం జిల్లా అధ్యక్షులుగా సురేష్

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల జిల్లా విద్యా శాఖ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎంపిక జిల్లా కేంద్రమైన బాపట్లలో శనివారం నిర్వహించారు. జిల్లా ఎంఈఓల సంఘం గౌరవాధ్యక్షులుగా కె సురేష్ (రేపల్లె), అధ్యక్షులుగా పి సుబ్రహ్మణ్యం (యద్దనపూడి) ప్రధాన కార్యదర్శిగా డి ప్రసాదరావు (బాపట్ల) కోశాధికారిగా ఎం వెంకటేశ్వర్లు (కారంచేడు), మహిళా ప్రతినిధిగా రోజ్ లాండ్, (వేమూరు) అదనపు కార్యదర్శులుగా, లాలమ్ పున్నయ్య(కొరిశపాడు), సిహెచ్ గోపి (యద్దనపూడి) వైస్ ప్రెసిడెంట్ ఐ వెంకటేశ్వర్లు(వేమూరు) హెడ్ క్వార్టర్ కార్యదర్శిగా ఎస్ నిరంజన్ (బాపట్ల) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓల సంఘం జిల్లా నూతన అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి మండలానికి ఇద్దరు ఎంఈఓలను నియమించడం హర్షణీయమని అన్నారు. పాఠశాల విద్య బలోపేతానికి తమవంతు కృషి చేస్తుమని అన్నారు.ఎంఈఓల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసికొని వచ్చి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.

నేడు రోటరీక్లబ్ నూతన ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఇంకొల్లు రోటరీ గంగ భవనం ఆవరణలో ఆదివారం రాత్రి జరగనుంది. అధ్యక్షులుగా కరి కమలేశ్వరరావు, కార్యదర్శి జెట్టి వెంకటేశ్వర్లు (స్వామి), కోశాధికారిగా చుండి సాంబశివరావులతో పాటు మరి కొంత మంది ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ ఎస్‌వి రామప్రసాద్, జిల్లా కార్యదర్శి కొల్లా సింగారావు, అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు పాల్గొంటారు.

ఉరి వేసుకుని ఆత్మహత్య

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం మండలంలోని పెద్దనల్లకాల్వ గ్రామంలో చేగిరెడ్డి కాశయ్య (51) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం ఉదయం ఇరుగు పొరుగు వారు గుర్తించి అతని భార్యకు సమాచారం ఇచ్చారు. కంభం ఎస్‌ఐ వి నాగమల్లేశ్వరరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థి మిస్సింగ్‌పై కేసు నమోదు

ప్రజాశక్తి-భట్టిప్రోలు(చుండూరు)

చుండూరు మండలం పెనుగుదురుపాడు గ్రామానికి చెందిన ఆనం భార్గవ్ అనే 15 ఏళ్ల విద్యార్థి పదో తరగతి పరీక్షలలో పెయిల్ అయ్యాడని తల్లిదండ్రులు మందలించటంతో ఇంటి నుంచి వెళ్లిపోయాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేశారు. ఈ నెల 15వ తేదీన పెనుగుదురుపాడు లోనే బస్సెక్కి వెళ్లాడని కనిపించిన వారు ఈ క్రింది ఫోన్ నంబర్‌కు తెలియపర్చాలని కోరారు. సెల్.9440796179, 9440796255 సమాచారం ఇవ్వాలని పోలీస్‌లు తెలిపారు.

గంగవరంలో అవయవదానం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

రమాదేవి (ఫైల్)

ఇంకొల్లు మండలం గంగవరం గ్రామానికి చెందిన రమాదేవి హైదరాబాదులో జరిగిన బైకు ప్రమాదంలో తీవ్రగాయాలపాలైంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆమెను బంధువులు గ్లోబల్ ఆసుపత్రిలో చేర్పించారు. రెండు రోజులపాటు వైద్యం చేసిన అక్కడి వైద్యులు రమాదేవి బ్రెయిన్ డెడ్ అయిందని నిర్ధారించారు. ఇక రమాదేవి ప్రాణాపాయ స్థితి నుంచి కోలుకోవటం కష్టమని బంధువులకు వివరించారు. దీంతో బంధువులు జీవన్ దాన్ సంస్థ ద్వారా అవయవదానం చేశారు. రమాదేవి మృతదేహాన్ని శనివారం గంగవరం తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. రమాదేవి కుటుంబ సభ్యులు చేసిన మంచి పనికి పలువురు అభినందించారు.

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

ప్రజాశక్తి-భట్టిప్రోలు(వేమూరు)

ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రమాదాలు నివరించుకోవాలని వేమూరు ఎస్‌ఐ సూచించారు. వేమూరు మండలం జంపని గ్రామ పరిధిలో వేమూరుతెనాలి రహదారి మార్గంలో వాహనదారులకు అవగాహ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు చెప్పి రావని, నిన్ను నమ్ముకొని ఉన్న నీ కుటుంబానికి అన్యాయం జరగకుండా ఉండటానికి హెల్మెట్ వాడకం శ్రేయస్కరమన్నారు. దీనికి గాను ప్రభుత్వం పలు రకాల కఠిన నిర్ణయాలు చేపట్టిందన్నారు. అలాగే ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.

విగ్రహం ఏర్పాటు చేస్తే కోర్టుకు వెళతాం

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల పట్టణంలోని చిలు రోడ్ సెంటర్‌లో కోన ప్రభాకరరావు విగ్రహం ఏర్పాటు చేస్తే అన్ని ప్రజా సంఘాలను ఏకం చేసి అడ్డుకుంటామని, అవసరమైతే కోర్టుకు వెళతామని బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘంటా అంజిబాబు అన్నారు. శనివారం ఆయన స్వగృహంలో విలేఖరులతో మాట్లాడారు. వందల కోట్ల ఆస్తులను దానం చేసిన పేరం గరుడా చలం నాయుడు సర్కిల్‌గా చిల్లు రోడ్డు సెంటర్‌కు నామకరణ చేయడంతో పాటు, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వారికి వారే తీర్మానాలు చేసుకొని కోన ప్రభాకరరావు సర్కిల్, విగ్రహం ఏర్పాటు చేస్తే అధికారులు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ఏకపక్ష నిర్ణయాలు మానుకొని పట్టణ ప్రజల అభీష్టం మేరకే పట్టణంలో రోడ్లు కూడలి ప్రాంతాలకు నామకరణం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజ్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు పఠాన్ రాజేష్, రేణుక, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యా సంస్థలు

సెలవుల్లోనూ తరగతులు • నిద్రావస్థలో విద్యాశాఖ • నిరసించిన ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-బాపట్ల

ప్రభుత్వ నిబంధనలను ప్రైవేట్ విద్యాసంస్థలు బేఖాతరు చేస్తున్నాయి. సెలవు రోజుల్లో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహించడంపై భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు తీవ్రంగా ఖండించారు. శనివారం సెలవు దినం అయినప్పటికీ ప్రైవేటు విద్యా సంస్థలు యథేచ్ఛగా తరగతులు నిర్వహించాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యా సంస్థలకు సెలవు అయినప్పటికీ తరగతులు నిర్వహించడంపై ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఆర్య మాట్లాడుతూ బాపట్ల పట్టణంలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఇది విద్యా సంస్థల యాజమాన్యాల బరితెగింపా? లేక విద్యా శాఖ అధికారుల చేతకానితనమా?

సెలవుల్లో నిర్వహిస్తున్న తరగతులు

అని ఆర్య ప్రశ్నించారు. జిల్లా విద్యా శాఖ అధికారి, మండల విద్యా శాఖ అధికారి కార్యాలయాలకు సమీపంలోనే ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలున్నాయని, అయినా ఎందుకు పర్యవేక్షించడం లేదని ప్రశ్నించారు. ఎటువంటి అనుమతులు లేకుండా పట్టణంలో వివేకా ఫాస్టర్ హైస్కూల్లో తరగతులు నిర్వహిస్తున్నారని, వీటిపై అధికారులు వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే విద్యార్థులతో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్, ఇంటర్ కాలేజీల పరిస్థితి ఇదే విధంగా ఉందని, పట్టణంలో ఉన్న కేవలం నాలుగు ప్రైవేట్ కార్పొరేట్ జూనియర్ కళాశాలలపై పర్యవేక్షణ అవసరమని అన్నారు. పట్టణంలో చైతన్య విజిఆర్‌ఎం, జూనియర్ కళాశాలలు సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్నా విద్యా శాఖ అధికారులు చర్యలకు పూనుకోవడం లేదన్నారు. జిల్లా అధికారుల పనితీరు మార్చుకోకుంటే ఎస్‌ఎఫ్‌ఐ చూస్తూ ఊరుకోదని, ఉన్నతాధికారులకు బలమైన కారణాలతో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

రాజారావుకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు జాలా అంజయ్య

నాగండ్ల వెంకట్రావుకు పితృవియోగం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

సిపిఎం ఇంకొల్లు మండల కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు తండ్రి నాగండ్ల రాజారావు(65) మృతి చెందారు. రాజారావు కుటుంబం ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి సహకారం అందిస్తోందని సిపిఎం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య పేర్కొన్నారు. సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య వెంకట్రావు కుటుంబాన్ని పరామర్శించారు. ఆదివారం రాజారావు అంత్యక్రియలు ఇంకొల్లు మండలం హనుమోజీపాలెంలో నిర్వహించారు. నివాళులర్పించిన వారిలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామ్, బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, చీరాల డివిజన్ కార్యదర్శి ఎన్ బాబూరావు, రైతుసంఘం నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, సిఐటియు డివిజన్ కార్యదర్శి జి ప్రతాప్, జి మహేష్, శంకరయ్య, శంకర్రావు, శ్రీనివాసరెడ్డి, గోవిందరాజులు, యెషయా, గంగయ్య, భానుప్రసాద్, వి సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎంపిక

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ బాపట్ల జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక జరిగింది. శనివారం బాపట్ల కలెక్టరేట్ అవరణలోని స్పందన హాలులో జరిగిన కార్యక్రమంలో నూతన జిల్లా నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు నూతన నాయకత్వాన్ని అభినందించారు. ముఖ్య అతిథిగా ఏపిఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రత్యక ఆహ్వానితులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్‌వి రాజేష్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఆర్‌విఎస్ కృష్ణమోహన్‌లు హాజరయ్యారు. ఈ ప్రత్యేక జిల్లా ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహణ అధికారిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేష్ వ్యహరించారు. ఈ సందర్భంగా ఇటీవల పదోన్నతి పొందిన తహాశీల్దార్లు కె గోపికృష్ణ, సురేష్ బాబు, వెంకటేశ్వరరావు, కె రవి కుమార్ లను సన్మానించారు.

పాపాయిపాలెంలో గడప గడపకూ

ప్రజాశక్తి-వేటపాలెం: మండల పరిధిలోని పాపాయిపాలెం గ్రామ సచివాలయం పరిధిలో శనివారం కరణం వెంకటేష్ బాబు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి అనంతరం ప్రజలతో మమేకమై జగన్నన అందించిన సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరాయా లేదా అని ప్రజలతో కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంవిఎస్, ఏపీఎం శ్రీనివాసులు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఆర్‌బికె ఛైర్మన్ కావూరి రమణ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, పులి హరి కృష్ణ, పులి శ్రీనివాసరావు, పులి బుజ్జి, మాజీ సర్పంచ్ పులి వెంకటేశ్వర్లు, బొమ్మిడి నాగరాజు, కర్నేటి వెంకట ప్రసాద్, మల్లవరపు హనుమంతు, ఆతిన సురేష్, పులి తిరుపతిరావు, సూరగాని పిచియ్య గౌడ్, ఆతిన నాగార్జున, గవిని శ్రీనివాసరావు, ఆతిన కృష్ణమూర్తి, కటుబోయిన శివ రామయ్య, పిట్టు శ్రీనివాసరావు, పులి వెంకట్రావు, అందే కృష్ణ, ఖాదర్, బుర్ల సాంబశివరావు పాల్గొన్నారు.

అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-పర్చూరు: పర్చూరు మార్కెట్ యార్డులో రూ.1.2 కోట్లతో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ఆమంచి కృష్ణమోహన్ ప్రారంభించారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యతను ఇక్కడ పరీక్షిస్తారని తెలిపారు. జంతువుల వ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడ నిర్వహిస్తారని వివరించారు. ఈ క్రాప్ చేయించుకున్న ప్రతి రైతుకి ఉచిత భీమా సౌకర్యం కల్పించిన దేశంలో మొట్ట మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని కొనియాడారు. పంటల బీమా కోసం రూ.3,000 కోట్లు కేటాయించడం ఎన్నడూ లేదన్నారు. నాయకులు కఠారి అప్పారావు, నీరుకట్టు వాసుబాబు, దండా చౌదరి, తోకల కృష్ణమోహన్, పోలూరి శివారెడ్డి, ముప్పాళ్ల రాఘవ, గోరంట్ల శివకుమారి, తులసి నాగమణి, జువ్వా శివరాం ప్రసాద్, ఎర్రాకుల తిరుమలేశ్వరరావు, మల్లా శ్రీనివాసరావు, జంగా అనీల్, గాదె సురేష్, ఇస్సాకు, తులసి రాజా పాల్గొన్నారు.

పెట్రోలు బంకును ప్రారంభిస్తున్న ఆమంచి కృష్ణమోహన్

నూతన పెట్రోలు బంకు ప్రారంభం

ప్రజాశక్తి-చినగంజాం

మండలంలోని చిన్నగంజాం బైపాస్ రోడ్‌లో అడవికుదురు ఎంపీటీసీ ఆమంచి సుబ్బారావుకు చెంది న ఐఓసీఎల్ నూతన నందన ఫిల్లింగ్ స్టేషన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పర్చూరు ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ముందుగా పెట్రోల్ బంకు ఆవరణలో కొబ్బరికాయ కొట్టి వాహనాలకు పెట్రోల్ నింపి ఆమంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జువ్వా శివరాం ప్రసాద్, దేవరపల్లి ఉప సర్పంచ్ తోకల కృష్ణమోహన్, ఎంపీటీసీ సుబ్బారెడ్డి, నాగాంజి, వైస్ ఎంపీపీ బాబురావు, మున్నం నాగేశ్వర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, శిఖరం రామకృష్ణ, రామకృష్ణ, చిన్నగంజాం మండలం బీసీ సెల్ వాటుపల్లి ప్రసాద్, ఎస్సి సెల్ అధ్యక్షుడు పాదర్తి ప్రకాష్, నూనె వెంకటేశ్వర్లు, మేడికొండ బాబు, తిరుపతిరావు, ఉప్పలపాటి అనిల్, అక్కల చంద్ర, పంతుల కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఒలంపిక్ పోటీలు

ప్రజాశక్తి వేటపాలెం

వేటపాలెంలోని వివేక స్కూల్లో శనివారం రాష్ట్రస్థాయి ఒలంపిక్ పోటీలు జరిగాయి. కరాటే, జుడో, టైక్వాండో, చెస్, కబడి విభాగాలలో నిర్వహించిన పోటీలకు వంద మంది విద్యార్థులు హాజరయ్యారు. ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బి రేవంత్ పవన్, జిల్లా కార్యదర్శి నరేంద్రరెడ్డి పోటీలను పర్యవేక్షించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ నెల 20న హరిద్వార్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు. వలేటి రాజశేఖర్, నున్న నాగేంద్రరావు, కృష్ణారావు పాల్గొన్నారు.

ఏపి హైకోర్టు జడ్జి మన్మథరావును సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

చీరాల కోర్టును సందర్శించిన ఏపి హైకోర్టు జడ్జి

సన్మానించిన బార్ అసోసియేషన్ సభ్యులు

ప్రజాశక్తి-చీరాల

చీరాల కోర్టును ఏపీ హైకోర్టు జడ్జి, ప్రకాశం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి కె మన్మథరావు శనివారం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి భారతితో కలిసి కోర్టు ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారికి చీరాల న్యాయ మూర్తులు, బార్ అసోసియేషన్ సభ్యులు మొక్కలతో, పుష్పగుచ్ఛాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. కోర్టు సందర్శన కార్యక్రమం అనంతరం చీరాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవ రమేష్ బాబు అధ్యక్షతన ఏపీ హైకోర్టు జడ్జి, ప్రకాశం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి కె మన్మథరావుకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు పలువురు మాట్లాడుతూ చీరాల కోర్టులో గతంలో 6 కోర్టులు ఉన్నాయని కాలక్రమేణ మూడు కోర్టులు జరుగుతున్నాయని అన్నారు. ఏడీజే కోర్టు, అదనపు కోర్టులు కావాలని తద్వారా లిటికల్ పబ్లిక్‌కు సత్వరమే న్యాయం చేకూరుతుందని, పలు సమస్యలను ఆయనకు విన్నవించి అభ్యర్థిస్తూ బార్ అసోసియేషన్ సభ్యులు ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయనను సత్కరించారు. సత్కార కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సుధా, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రెహనా, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి నిషాద్‌నాథ్, ఎస్టిసి మెజిస్ట్రేట్, మరియు సీనియర్ న్యాయవాదులు బండారుపల్లి హేమంత్ కుమార్, కరేటి రవికుమార్‌రెడ్డి, టిజె సాయిబాబా, ఎంవీ చలపతిరావు, రావుల రమేష్ కుమార్, కర్నేటి రవి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి రమేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, ముద్దన సురేష్ చౌదరి, ఎం రవి సిరాజ్ ఎన్ రామకోటేశ్వరరావు, ఫణి, నాగ్ ఏ మనీ నాగ సేన పలువురు సభ్యులు పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా చెత్త సంపద కేంద్రం

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలో ఆయా గ్రామాలలో నిర్మించిన సంపద కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయి. ఈ కేంద్రాలకు రంగులు వేశారు గాని సంపద ఎక్కడ అని రైతులు ప్రశ్నిస్తున్నారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి డంపింగ్ యార్డ్‌లు నిర్మించారు కానీ అవి నిరుపయోగంగా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైగా ఈ డంపింగ్ యార్డులు మందు బాబులకు నిలయాలుగా మారాయి. గ్రామాలలో చెత్తను సేకరించి, డంపింగ్ యార్డ్ ద్వారా రైతులకు తక్కువ ధరకే నాణ్యమైన వర్మి కంపోస్టు

నిరుపయోగంగా ఉన్నచెత్తసేకరణ కేంద్రం షెడ్డు

ఎరువును తయారు చేసి విక్రయించాల్సి ఉంది. ఆ ఎరువును రైతులు వినియోగించుకుని అధిక దిగుబడులు సాధించాల్సి ఉంది. కానీ మండలంలో ఏ గ్రామంలో కూడా ఈ తరహా వ్యవహారం కనిపించడం లేదు. గ్రామాల్లో చెత్తను సేకరించే రిక్షా కార్మికులకు నెలల తరబడి అధికారులు జీతాలు చెల్లించకపోవడంతో, వారు చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించడం మానుకున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రైతులకు డంపింగ్ యార్డ్ ద్వారా నాణ్యమైన వర్మి కంపోస్టు ఎరువును తయారు చేసి ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పోటాపోటీగా 'జయంతి' కార్యక్రమాలు

ప్రజాశక్తి- గిద్దలూరు

గిద్దలూరు రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. అధికార పార్టీలో ఒకరిని మించి ఒకరు పోటాపోటీగా రాజకీయాలు చేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రం అయినా గిద్దలూరులో రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. వైయస్సార్ జయంతి వేడుకలను ఆ పార్టీకి చెందిన వైసీపీ నాయకులు పోటీపడి వేరు వేరుగా నిర్వహించడం ప్రస్తుత హాట్ టాపిక్‌గా మారింది. శనివారం నాడు జరిగిన వైయస్సార్ జయంతి వేడుకలు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆదేశానుసారం స్థానిక వైసీపీ కార్యాలయంలో చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. అయితే ఈ కార్యక్రమానికి ఎంపీపీ కడపలక్ష్మి దంపతులు హాజరుకాలేదు. ఎంపీపీ కడపలక్ష్మి, మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి దంపతులు, పది రూపాయల డాక్టర్ బ్రహ్మానందరెడ్డి మరి కొంత మంది నాయకులతో కలిసి స్థానిక వైయస్సార్ సర్కిల్‌లోని వైయస్సార్ విగ్రహం వద్ద వారు కేక్ కట్ చేసి వైయస్సార్‌కు నివాళు లర్పించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి తనయుడు పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి మరి కొంతమంది కలిసి స్థానిక ప్రవీణ్ లాడ్జి ఆవరణలో కేక్ కట్ చేశారు. అనంతరం 2కె రన్‌ను ప్రారంభించారు.

యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-శింగరాయకొండ

మాట్లాడుతున్న దామచర్ల సత్య

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను కొండేపి నియోజకవర్గంలో విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ (సత్య), కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. శనివారం రాత్రి టంగుటూరు మండలం ఐఓసీ ఎదురుగా దామచర్ల కంపెనీలో కొండేపి నియోజకవర్గ టీడీపీ విస్తతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఈనెల 14వ తేదీ రాత్రి గానీ, 15వ తేదీ ఉదయం గానీ ప్రకాశం జిల్లాలోకి రాబోతుందని.. జిల్లాలోని కొండేపి నియోజకవర్గంలోని పొన్నలూరు మండలంలోకి ప్రవేశించబోతుందన్నారు. పొన్నలూరు మండలం అగ్రహారం వద్ద జరిగే బహిరంగ సభకు కొండేపి నియోజకవర్గంలో నుంచి వేలాది మంది తరలిరావాలన్నారు. నెల్లూరు జిల్లా నుంచి ప్రకాశం జిల్లా కొచ్చేటప్పుడు ఘన స్వాగతం పలికేందుకు కూడా భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. కొండేపి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి నాయకులు హాజరయ్యారు.

ప్యాప్టో జిల్లా సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కనిగిరి

మాట్లాడుతున్న దద్దాల శ్రీనివాసులు

ప్యాప్టో జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ప్యాప్టో జిల్లా జనరల్ సెక్రటరీ దద్దాల శ్రీనివాసులు తెలిపారు. ప్యాప్టో కనిగిరి జోనల్ కమిటీ సమావేశం కనిగిరి పట్టణంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ నెల 9న ఒంగోలులోని రంగా భవన్‌లో జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కోరారు. జిల్లా సదస్సు జయప్రదం కోసం సన్నాహక సమావేశం కనిగిరిలో నిర్వహించామన్నారు. సమావేశంలో ఖాజా, రాజ్ కుమార్, తిరుపతిరెడ్డి, సిహెచ్ వెంగయ్య, రమణారెడ్డి, బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, టి.వెంకటేశ్వర్లు, ప్రేమ్‌కుమార్, జి రంగారావు పాల్గొన్నారు.

తానా మహాసభలకు హాజరైన గ్రామస్తులు

తానా మహాసభలలో మోపాడు గ్రామస్తులు

ప్రజాశక్తి-పామూరు

అమెరికాలో జరిగే తెలుగువారి ఆత్మగౌరవానికి సంబంధించిన తానా మహాసభలలో పామూరు మండలం, మోపాడు గ్రామానికి చెందిన గుర్రం వెంకటేశ్వర్లు కుమారుడు గుర్రం గోపి, సోదరుని కుమారుడు గుర్రం శ్రీకాంత్ పాల్గొన్నారు. తెలుగువారిని ఆత్మీయంగా పలకరించారు. అమెరికాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలుగువారు నిర్వహించే తానా మహాసభలు గర్వించదగ్గ పరిణామమని ఎందరో నాయకులు, ప్రముఖులు పాల్గొంటారని గుర్రం సోదరులు తెలిపారు. అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి ముప్పరపు వెంకయ్య నాయుడుని, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణను కలుస్తామని, వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బసవతారకం క్యాన్సర్ ట్రస్ట్ కు తెలుగు వారి తరఫున భారీ విరాళాన్ని అందజేస్తామని గుర్రం గోపి, గుర్రం శ్రీకాంత్ తెలిపారు.

వైఎస్.రాజశేఖరరెడ్డికి ఘన నివాళి

చీమకుర్తిలో వైఎస్ఆర్‌కు నివాళులర్పిస్తున్న బూచేపల్లి

ప్రకాశంలోని అన్ని మండలాల్లో జయంతి వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి 74వ జయంతి కార్యక్రమం శనివారం ఒంగోలు నగరంలో ఘనంగా జరిగింది. స్థానిక చర్చి సెంటర్‌లోని ఆయన విగ్రహానికి ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెసుపార్టీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్మన్‌శింగరాజు మీనా కుమారి, వైసిపి పార్టీ నగర అధ్యక్షులు కటారి శంకర్, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు. వైసిపి జిల్లా కార్యక్రమంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. తరువాత నగరంలోని పలు చోట్ల కేక్ కటింగ్, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చీమకుర్తి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బూచేపల్లి కళ్యాణ మండపం ఆవరణలో వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పూలమాలలు వేసి.. నివాళు లర్పించారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్ సెంటర్, ఎన్ఎస్పి కాలనీ సెంటర్‌లోని విగ్రహాలకు పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. బూచేపల్లి ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పిటిసి వేమ శ్రీనివాసరావు, మండల వైసీపీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, చీమకుర్తి పట్టణ అధ్యక్షుడు కే శేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, చైర్మన్ బి వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ జే శ్రీనివాసరావు, చీమకుర్తి సొసైటీ అధ్యక్షుడు జి ఓబుల్ రెడ్డి, కౌన్సిలర్లు భీమన వెంకట్రావు, ఏ.రాంబ్రహ్మాం, సోమ శేషాద్రి, పత్తి కోటేశ్వరరావు, జి చంద్ర, డి వెంకట్రావు, ఎస్ సుందర్ రామిరెడ్డి, పాలడుగు సుబ్బారావు పాల్గొన్నారు.

సిఎస్‌పురం రూరల్: వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ సీపీ కావలి నియోజక వర్గ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు మండలంలోని కోవిలంపాడు గ్రామంలో జరిగిన రాజశేఖరరెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి.. నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోను సరస్వతి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపిటిసి మునగల వెంకటనారాయణ రెడ్డి, గోను చంద్రశేఖర్ నాయకులు పాల్గొన్నారు.

టంగుటూరు: ప్రజారోగ్య శాఖలో సమూల మార్పులు తెచ్చి వైద్య సేవలను ప్రజల ముంగిటకు తెచ్చిన ఆరోగ్య ప్రదాత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి అని కొండపి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. శనివారం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని టంగుటూరు బస్ స్టాప్ సెంటర్ లోని వైయస్ విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల జెసీఎస్ కన్వీనర్, వైసీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షులు చింతపల్లి హరిబాబు, మండల వైసీపీ అధ్యక్షులు సూదనగుంట శ్రీహరిరావు, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, నాయకులు ఉప్పలపాటి సుబ్బరాజు, మన్నం వెంకయ్య, కొమ్ము ప్రభుదాసు సనగర కోటి, తదితరులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా కొండపి నియోజకవర్గ వైసిపి ఇన్ చార్జి వరికూటి అశోక్‌బాబు స్థానిక రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. జరుగుమల్లి ఎంపిడిఓ కార్యాలయం వద్ద నున్న రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శింగరాయకొండ: శింగరాయకొండలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కొండపి వైసీపీ ఇంచార్జి వరికూటి అశోక్‌బాబు కందుకూరు రోడ్డు దగ్గర వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో యన్నబత్తిన వెంకటేశ్వర్లు, వైస్‌ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, ఎస్‌కె.సలీం భాష, షేక్.సలీం, మాదాల శంకర్, పఠాన్ రియాజ్, రాజు, వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

– సింగరాయకొండ గ్రామపంచాయతీలోని సుందర్‌నగర్ వద్ద వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైసిపి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కొనకనమిట్ల: పేద, బడుగు, బలహీన వర్గాల పక్షపాతి వైయస్సార్ అని కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం కొనకనమిట్ల బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మూరబోయిన మురళీకష్ణ, జడ్‌పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, మాజీ ఎంపీపీ రామనారాయణరెడ్డి, మండల వైకాపా కన్వీనర్ మోర శంకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: తెలుగు రాష్ట్రాల ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిన జనహృదయనేత వైఎస్ఆర్ అని ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి భారీ కేకు కట్ చేశారు.

దరిశి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు శనివారం వైసిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సోదరుడు మద్దిశెట్టి రవీంద్ర వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పొదిలి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తూ రాజన్న రాజ్యాన్ని తలపిస్తోందని మార్కాపురం శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి అన్నారు. శనివారం స్దానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయాధికారి ఎస్‌కె జైనులాబ్దీన్ అధ్యక్షతన జరిగిన వైఎస్ఆర్ రైతు దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. కార్యక్రమంలో దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరక్టర్ కసిరెడ్డి వెంకట రమణారెడ్డి, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకట రెడ్డి, జిల్లా ఆహార సలహాసంఘం సభ్యులు కొండ్రగుంట సుబ్బారావు పాల్గొన్నారు.

ఒంగోలులో కేక్ కట్ చేస్తున్న మేయర్ సుజాత, ఎంపీ మాగుంట, జంకె వెంకటరెడ్డి

మార్కాపురం: వైఎస్ రాజశేఖరరెడ్డిని తెలుగు ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని, ఆయన మహనీయుడని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి కొనియాడారు. శనివారం నిర్వహించిన డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు మెంబర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ పాల్గొన్నారు.

కనిగిరి: కనిగిరి పట్టణంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రామధుసూదన్‌యాదవ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

జగనన్న హయాంలోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-కంభం రూరల్

జగనన్న హయాంలోనే అభివృద్ధి సాధ్యమని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పేర్కొన్నారు. శనివారం ఆయన కంభం పట్టణంలోని సచివాలయం-2 మరియు మూడు సచివాలయాల పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన గాంధీ బజారు అమ్మవారిశాల తెలుగు వీధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను తీర్చడంలో వైసిపి ప్రభుత్వం అన్నివేళలా అందుబాటులో ఉండేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు అడుగడుగునా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ప్రభుత్వం: బుర్రా

ప్రజాశక్తి-పామూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తుందని కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదనయాదవ్ అన్నారు. శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వగ్గంపల్లి పంచాయితీలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదనయాదవ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గంగసాని హుస్సేన్‌రెడ్డి, ఎంపిపి గంగసాని లక్ష్మీ సర్పంచ్ చప్పిడి సుబ్బయ్య, గట్లా భాస్కరరెడ్డి, కోఆప్షన్ సభ్యులు నాయబ్‌రసూల్ పాల్గొన్నారు.

ప్రసాద్‌ను అభినందిస్తున్న జెసి, జడ్పీ ఛైర్‌పర్సన్

ఉత్తమ రైతుగా వైస్ ఎంపిపి ప్రసాద్

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండల వైస్ ఎంపిపి వేముల వెంకట ప్రసాద్‌ను ఉత్తమ రైతుగా ఎంపిక చేశారు. శనివారం నాడు ఒంగోలులో జరిగిన కౌలు రైతు బీమా పథకం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా డాక్టర్ వైస్సార్ ఉచిత పంటల బీమా విడుదల కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకట ప్రసాద్ ప్రసంగించారు. వెంకట ప్రసాద్‌ను జడ్పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ద్వారా శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కొండపి మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, రైతులు పాల్గొన్నారు.

37 బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రంలో శనివారం నాడు కొనుగోలు అయిన పొగాకు బేళ్లు 472 ఉన్నాయని వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు. వేలం కేంద్రానికి అన్ని గ్రామాలకు చెందిన రైతులు ప్లాట్ అండ్ బిట్స్ 509 బేళ్లను అమ్మకానికి ఉంచారు. అందులో 472 బేళ్లు కొనుగోలు చేయగా మిగిలిన 37 బేళ్లు వివిధ కారణాల చేత ఇంటికి తిరుగుముఖం పట్టాయి. అత్యధిక ధర కిలో రూ.140, అత్యల్ప ధర కిలో రూ.50, సరాసరి ధర కిలో రూ.95.05 పలికిందన్నారు.

పేదల ముంగిటకే ప్రభుత్వ పథకాలు

వైసిపి కొండపి ఇన్‌ఛార్జి వరికూటి

ప్రజాశక్తి-జరుగుమల్లి

పేదల ముంగిటకే ప్రభుత్వ పథకాలు వచ్చాయని, సిఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యమని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరి కూటి అశోక్‌బాబు అన్నారు. మండలం లోని వర్ధినేనివారిపాలెం గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో శనివారం అశోక్‌బాబు పాల్గొన్నారు. ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అంద జేశారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా పేదల ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో గంగవరపు మోహనరావు, దగ్గుపాటి కృష్ణ వీరి రెండు కుటుంబాలు అశోక్‌బాబు సమక్షంలో వైయస్ఆర్‌సిపిలో చేరారు. కార్యక్రమంలో వైసిపి మాజీ కన్వీనర్ గాలి శ్రీను, జెసియస్ కన్వీనరు తాటికొండ రామచంద్రరావు, గాలి కృష్ణ, టి.బ్రహ్మయ్య, నల్లూరి సురేంద్ర, కొమ్మాలపాటి మధు, పచ్చవ

ప్రజలతో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

సర్పంచి కొండాబత్తిన కృష్ణయ్య పాల్గొన్నారు.

చైతన్యనగర్‌లో నీటి కుళాయిలు ఏర్పాటు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని చైతన్య నగర్‌లో ప్రజలకు నీటి కష్టాలు తీర్చేందుకు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో నూతనంగా నీటి కుళాయిలను ఏర్పాటు చేశారు. ఈ కుళాయిలను శనివారం సర్పంచ్ రామావత్ అరుణాబాయి ప్రారంభించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ రామావత్ అరుణాబాయి మాట్లాడుతూ మంచినీటి ఎద్దడి నివారించేందుకు యర్రగొండపాలెం పంచాయితీ పరిధిలో యుద్ద ప్రాతిపదికన అవసరమైన చోట నీటి కుళాయిలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

కుళాయిని ప్రారంభిస్తున్న సర్పంచ్

అంతేకాకుండా నీటి అవసరాలు తీర్చేందుకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సహకారంతో మంచినీటి బోర్లను వేయించి వాటి ద్వారా పైపులైన్లు, కుళాయిలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇటీవలనే మంత్రి సురేష్ సొంత నిధులు రూ. మూడు లక్షలతో ఇందిరమ్మ కాలనీలో మంచినీటి బోరు వేయించి పైపులైన్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎక్కడైనా నీటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

తహశీల్దార్ ప్రసాద్

ప్రజాశక్తి-కొనకనమిట్ల

జగనన్న సురక్ష పథకం సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ బిఆర్ఎవి.ప్రసాద్ అన్నారు. శనివారం గార్లదిన్లో మండలంలోని గార్లదిన్నె గ్రామంలో వాలంటీర్స్‌తో ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ సోమవారం సచివాలయ పరిధిలో సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఎలాంటి రుసుము చెల్లించకుండా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సచివాలయ పరిధిలోని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటింటా సర్వే త్వరగా పూర్తి చేయాలని వాలంటీర్లకు సూచించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడుతూ 10వ తేదీన జరిగే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి విజయవంతం చేసేందుకు సిబ్బంది కష్టి చేయాలన్నారు. అనంతరం వెలుగొండ పుణ్యక్షేత్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామిని తహశీల్దార్ ప్రసాదు దర్శించుకున్నారు. వీరితోపాటు ఆలయ చైర్మన్ సాని కొమ్ము తిరుపతిరెడ్డి, వీఆర్ఓ కుందూరు రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు

ప్రజాశక్తి-పామూరు

అంగన్‌వాడీ కార్యకర్తలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదని సిఐటియు మండల నాయకులు కొమ్మలపాటి మాల్యాద్రి అన్నారు. శనివారం కాపు వీధిలోని అంగన్‌వాడీ సెంటర్ వద్ద నిరసన గోడపత్రికలు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు సరైన పోష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్రం కంటే ఎక్కువ వేతనం

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇస్తామని హామీ ఇచ్చి గెలిచిన తరువాత హామీని మరిచారని ఆరోపించారు. జూలై 10, 11 తేదీలలో 36 గంటల పాటు జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ టీచర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కె శంకర్, రమాదేవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

బూచేపల్లి యూత్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-దరిశి

తాళ్ళూరు మండలం గుంటిగంగమ్మ దేవస్థానం సమీపాన తేజ ఆశ్రమంలో వృద్ధులకు బూచేపల్లి యూత్ ఆధ్వర్యంలో మాజీ ఎంపిపిలు పోశం మధుసూధనరెడ్డి, రామిరెడ్డి, మోషే ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిత్యావసర సరుకులు కూడా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరామిరెడ్డి, పెద్దిరెడ్డి, కొండారెడ్డి, జక్కుల రామక్రిష్ణ, నాగేశ్వరరావు, శ్రీనివాసవర్మ, కొండలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్వో వాటర్‌ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-కంభం రూరల్

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్ఒ మినరల్ వాటర్‌ప్లాంట్‌ను సయ్యద్ జాకీర్ హుస్సేన్, మొగల్ మహబూబ్ మహబూబ్ బేగ్ శనివారం ప్రారంభించారు. కంభం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అదామా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆర్థిక సహకారంతో గోగులదిన్నె నందిరెడ్డి, అనసూయమ్మల జ్ఞాపకార్థం రూ.నాలుగు లక్షల ఖర్చుతో ఈ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేశారు. ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన దాతలకు, ప్రిన్సిపాల్ పి.సైమన్ విక్టర్, ఫిజికల్ డైరెక్టర్ ఎం.మురళికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి సైమన్ విక్టర్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ పులి శ్రీనివాస ప్రసాద్, కార్యదర్శి విట్టా వెంకట శ్రీనివాసరావు, కోశాధికారి తన్నీరు బాల రంగారావు, ఉపాధ్యక్షులు, సయ్యద్ మహబూబ్ బాషా, లయన్ సభ్యులు పేర్లి గుండయ్య, దాదా, డాక్టర్ సయ్యద్ నజీర్ భాష, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా ఓపీ సేవలు

ప్రజాశక్తి-ఒంగోలు

స్థానిక వెంకటరమణ హాస్పిటల్‌లో ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు, వైసిపి పల్నాడు, బాపట్ల, ప్రకాశం వైద్యవిభాగం కోఆర్డినేటర్ డాక్టర్ చిట్టితోటి జీవన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఓపీ సేవలు అందజేశారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఆయనపై ఉన్న అభిమానంతో ఉచిత ఓపీ సేవలు అందించినట్లు ఆయన తెలిపారు.

రూ.10 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని గంజివారిపల్లి గ్రామంలో కిడ్నీ వ్యాధితో చనిపోయిన బొమ్మాజీ చెన్నయ్య కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు నగదును గంజివారిపల్లి సర్పంచ్ దుగ్గంపూడి సుబ్బారెడ్డి శనివారం అందజేశారు. మృతుడు వైయస్సార్ భీమా సౌకర్యం కలిగి ఉన్నందున మిగతా పరిహారం తొందర్లోనే చెన్నయ్య కుటుంబ సభ్యులకు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలునాయక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పర్రె కేశవులు కుటుంబసభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామ టిడిపి నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు పర్రె కేశవులు ఇటీవల మృతిచెందారు. ఈ నేపథ్యంలో శనివారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య నాయుడుపాలెం గ్రామానికి వచ్చి కేశవులు కుటుంబసభ్యులను పరామర్శించారు. జడ్పీటీసిగా కేశవులు మండల ప్రజలకు చేసిన సేవలను సత్య ఈ సందర్భంగా నాయకులకు గుర్తు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాతూరి వెంకటేశ్వర్లు, దామచర్ల హరిబాబు పాల్గొన్నారు.

వికలాంగులకు అన్నదానం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు బాల చంద్రుడు ఆధ్వర్యంలో వికలాంగులకు వైఎస్ఆర్ జయంతి సందర్భంగా శనివారం అన్నదానం ఏర్పాటు చేశారు. వీల్ చైర్స్, వినికిడి పరికరములు, పింఛన్లు మంజూరుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఓట్లను తొలగిస్తే సహించం: టిడిపి

ప్రజాశక్తి-పామూరు

ఓటరు లిస్టులో ఉన్న ఓట్లను తొలగించే వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం టిడిపి కార్యకర్తల ఆధ్వర్యంలో పట్టణంలోని అబ్దుల్ కలాం సెంటర్లో ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకుదెరువు కోసం పనులు చేసుకునేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లారని వారి ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. టిడిపి కార్యకర్తల ఆధ్వర్యంలో ఓటర్ల జాబితాలను పరిశీలించి మరియు ఫోన్ సమాచారం సేకరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పామూరు టౌన్ అధ్యక్షులు షేక్ కాజా రహమతుల్లా, రామారావు, ఇర్రి కోటిరెడ్డి, అమీర్‌బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
7
ఆదివారం 9 జులై 2023

వైఎస్ఆర్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-రేపల్లె

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఎంపీ మోపిదేవి వెంకటరమణ కేక్‌ను కత్తిరించారు. అనంతరం బస్‌స్టాండ్ సెంటర్లో ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు మాట్లాడుతూ, అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా రాజశేఖర్‌రెడ్డి పేరు గడించారని తెలిపారు. ఒక డాక్టర్‌గా ప్రజల అవసరాలను గుర్తించి ఉచితంగా వైద్య సేవలు అందించాలనే ఆశయంతో ఆరోగ్యశ్రీని ఏర్పాటు చేసిన మహనీయుడని కొనియాడారు. విద్యకు పేదరికం అడ్డు కాకూడదని, ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్సార్‌దేనని అన్నారు. ఆయన భౌతికంగా దూరమైనా ఆంధ్రుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారని అన్నారు. 108ని అందుబాటులోకి తీసుకుని వచ్చి ఆపదలో ఉన్న వారికి తక్షణ వైద్యసేవలు అందించారని వివరించారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ కట్టా మంగా, వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కొల్లూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున కొల్లూరు పోలీస్ స్టేషన్ దగ్గరలో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల అధ్యక్షులు రామకృష్ణ, కొల్లూరు మండల వైస్ ప్రెసిడెంట్ మురాల రాంబాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్చూరు: ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మరపురాని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డికి అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చేసిన మంచి పనులను గుర్తుచేసుకొని కన్నీరుపెట్టారు. పర్చూరులో దివంగత వైఎస్సార్ 74వ జయంతి వేడుకలను అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ స్థానిక పార్టీ కార్యాలయం నుంచి బొమ్మల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. బొమ్మల సెంటర్లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పులమాలలు వేసి నివాళులర్పించారు. సమీపంలోనే ఉన్న వంగవీటి మోహన్‌రంగా, బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు కూడా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి అభిమానులు అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఒక సభలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయం నిమిత్తం రైతులకు ఏడు గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చిన వైఎస్సార్ గొప్ప రైతు పక్షపాతి అని కొనియాడారు.

నిజాంపట్నం: పేదల గుండె చప్పుడు వైఎస్సార్ అని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్‌బాబు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా శనివారం నిజాంపట్నంలో వైఎస్సార్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అన్ని వర్గాల పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజల హదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహా నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆ మహానాయకుడు చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పి నాజర్‌ఖాన్, సర్పంచ్ పోలేరమ్మ, ఉప సర్పంచ్ మార్కండేయులు, బోటు ఓనర్స్ యూనియన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల రూరల్

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల ఇన్‌ఛార్జి అసోసియేటెడ్ డీన్ డాక్టర్ వినోద్ కొనియాడారు. ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాలలో శనివారం మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా రైతు దినోత్సవం వేడుకలను ఘనంగా నివహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివ్వాలర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజును రైతు దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ రైతులకు చేసిన మంచి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ విమలా బీర, బ్లెస్సి, ఫణీంద్ర, సుజాత తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో..



కొల్లూరు, నిజాంపట్నం, రేపల్లెల్లో వైఎస్ఆర్ జయంతి వేడుకల దృశ్యాలు

అద్దంకిలో ట్రాఫిక్ కష్టాలు

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పట్టణంలో ట్రాఫిక్ కష్టాలు పెరిగిపోతున్నాయి. తరచూ ట్రాఫిక్‌కు అంతరాయాలు ఏర్పడుతున్నాయని అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలు ఆయన మాటల్లోనే.. నామ్ రోడ్డు నుంచి సెంట్రల్ బ్యాంక్ మీదుగా హైవేకు అనుసంధా నం జరిగే రేణింగవరం రోడ్డులో కాకానిపాలెం మండపం రోడ్డు వరకు ఆక్రమణలు పెరిగాయి. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులేర్పడు తున్నాయి. పలుమార్లు ట్రాఫిక్ జామ్ అవుతుండడంతో ప్రజలు కష్టాలు పడాల్సి వస్తోంది. అసలు ఈ రోడ్డు వెడల్పు ఎంత? ప్రస్తుతం ఎంత ఉంది? ఆక్రమణలు ఏ మేరకు జరిగాయి అనేది తెలుసుకునేందుకు అధికారుల కు అర్జీలు సమర్పించి నప్పటికీ పట్టించుకునేవారే కరువయ్యారు. ఈ ప్రాంతంలో రోడ్డు విస్తీర్ణం, డ్రైనేజీ కొలతల వివరాలపై పురపాలక సంఘం అధికారులను సమాచార హక్కు చట్టం కింద అడిగినప్పటికీ ఇంతవరకు సమాచారం అందించ లేదు.

కాకానిపాలెం మండపం రోడ్డుకు వెళ్లే రహదారిలో ట్రాఫిక్ కష్టాలు

ప్రధాన రోడ్డు నుంచి కాకానిపాలెం మండపం వరకు వాహన చోదకులు వెళ్లాలంటేనే అనేక ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇదే ప్రదేశంలో డ్రైనేజీలు రోడ్డులోకి జరిపి నిర్మిస్తున్నారు. దీని వల్ల కూడా ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. సమాచార హక్కు చట్టం కింద ప్రజలు అడిగినదానికి సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారు. ఈ రోడ్డులో ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక పురపాలక సంఘం అధికారుల మీద ఉంది. రోడ్డు మీదకు వచ్చిన ఆక్రమణలు తొలగించాలని పలుమార్లు అర్జీలు పెట్టినా అధికారులు అలసత్వం వహిస్తున్నారు. ఏది ఏమైనా ఈ రోడ్డు ట్రాఫిక్ జామ్ విషయంలో 10 లేక 15 రోజులలో రోడ్డు ఆక్రమణలు తొలగించాలని, ఆ విధంగా జరగని పక్షంలో న్యాయస్థానం మెట్లు ఎక్కక తప్పదని, ఇది చివరి విజ్ఞప్తిగా అధికారులు భావించాలని అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు పత్రికా ముఖంగా పేర్కొన్నారు.

వాహనాల పార్కింగుతో పూర్తిగా కుంచించుకుపోయిన రోడ్డు

విత్తన ఎంపికలో జాగ్రత్త వహించాలి

వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు సయ్యద్ అక్తర్ హుస్సేన్

ప్రజాశక్తి-రేపల్లె

పంటల సాగులో కీలకమైన విత్తనాల ఎంపికలో రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు సయ్యద్ అక్తర్ హుస్సేన్ సూచించారు. శనివారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ పలు విషయాలను వెల్లడించారు. అదును దాటి పోతున్నదని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. రుతు పవనాలు ఆలస్యమైనా రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. అనువైన పరిస్థితులు నెలకొన్న తర్వాతే పంటలు విత్తుకోవడం మంచిది. ఈసారి సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్న నేపథ్యంలో రైతులు దీర్ఘకాలిక పంటల కంటే మధ్య, స్వల్పకాలిక పంటలను ఎంచుకోవడం మంచిది. వాతావరణానికి అనువైన పంటలు విత్తుకుంటే ఎలాంటి నష్టం ఉండదు. స్వల్ప కాలిక రకాలను ఎంచుకుని జూలై చివరలో నార్లు పోసుకుని ఆగస్టులో నాట్లు వేసుకోచ్చు. మరి ముఖ్యంగా రైతులు గమనించాల్సిన విషయం.. మార్కెటింగ్, మద్దతు ధర ఉన్న రకాలనే రైతులు సాగు చేయాలి. మద్దతు ధర లేని, ఈ నేలలకు అనుకూలంగా ఉండని బిపిటి 2595, బిపిటి 3291, ఎంసీఎం 101, ఎంసీఎం100 రకాలను సాగు చేయొద్దని స్పష్టం చేశారు. ఇందుకు ప్రత్యామ్నాయ రకాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు రైతులు పాటించాలని కోరారు. ఖరీఫ్‌కు సంబంధించి నియోజకవర్గంలోని రేపల్లె, చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం మండలాల్లో సమగ్ర సస్యరక్షణ చర్యలు, వరి సాగుకు అనువైన విత్తనాలు ఎంచుకోవాలని, రైతుభరోసా కేంద్రాల్లో అందుతున్న సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

టిడిపి నాయకులవి చౌకబారు విమర్శలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

వైసీపీ ప్రభుత్వంపై టిడిపి నాయకులు చౌకబారు విమర్శలు మానుకోవాలని మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్ అన్నారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సలీమ్ మాట్లాడుతూ టిడిపి వార్డు మెంబరుగా కూడా గెలవలేని తునుగుంట్ల సాయిబాబా వైసీపీ మ్యానిఫెస్టో చూపిస్తూ అమలు చేసిన వాగ్దానాలపై చర్చలకు సిద్ధమనటం విడ్డురంగా ఉందన్నారు. గత ఎన్నికలలో ఆరు వందల అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన పాలించిన టిడిపికి వాటిపై చర్చించేందుకు సిద్ధమా అని ప్రశ్నించారు. చౌకబారు మాటలు మనుకోకపోతే నికంటే ఎక్కువగా మాటల యుద్ధం చేపట్టగలమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంభం మరియమ్మ, నాయకులు పి అరుణ్ శాస్త్రి, కోటేశ్వరరావు, సాయి, దేవదాసు, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ఇంటింటి సర్వే చేసి ఓటర్ల జాబితాను నవీకరించుకోవాలి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంటింటి సర్వే చేసి ఓటర్ల జాబితాను నవీకరించుకోవాలని ఇంకొల్లు తహశీల్దారు పి బ్రహ్మయ్య బిఎల్‌ఓలకు సూచించారు. ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే సరిచేసుకోవాలని బిఎల్‌ఓలకు సూచించారు. పోలింగ్ స్టేషన్లలో ఉన్న వసతులను వెరిఫికేషన్ చేయడం గురించి వివరించారు. తుది ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యాచరణ ప్రణాళిక ఖరారు జూలై 21, 2023 నుంచి ఆగస్టు 21 వరకు బిఎల్‌ఓల ఇంటింటి పరిశీలన అక్టోబరు 17న సమగ్ర ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అక్టోబరు 17 నుంచి నవంబరు 30 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ పూర్తి చేయాలన్నారు. జనవరి 5, 2024వ తేదీ ఓటర్ల జాబితా ప్రచురణ చేస్తారన్నారు. జనవరి 1, 2024 కల్లా 18 సంవత్సరాలు నిండే యువత ఓటర్లుగా నమోదు అయ్యేందుకు అవకాశం కల్పించామని తెలిపారు.

రూట్‌మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఉగ్ర నరసింహారెడ్డి

యువగళం రూట్‌మ్యాప్ పరిశీలన

ప్రజాశక్తి-వెలిగండ్ల

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర రూట్ మ్యాప్‌ను కనిగిరి నియోజకవర్గం ఎంట్రన్స్ పాలేటి గంగ వద్ద శనివారం టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పరిశీలించారు. ఆయన వెంట వెలిగండ్ల టీడీపీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, పిసిపల్లి టిడిపి నాయకులు నాగోతు శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు, వడ్డంపూడి వెంకటసుబ్బయ్య తదితరులు ఉన్నారు.

నారా లోకేష్‌తో మహిళా నాయకులు

'యువగళం'లో రాష్ట్ర మహిళా నాయకులు

ప్రజాశక్తి-కొండపి

యువగళం పాదయాత్రలో కొండపి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా నాయకులు శనివారం నాడు పాల్గొని సంఘీబావం తెలిపారు. యువగళం కావలి నియోజకవర్గంలోని అల్లూరుకు చేరుకుంది. అక్కడ రాష్ట్ర మహిళా నాయకులతో పాటు తెలుగుదేశం మండల మహిళా నాయకులు కొత్త మంగమ్మ కూడా పాల్గొన్నారు.

మాగుంటతో మాట్లాడుతున్న శిద్దా రాఘవరావు

మాగుంటను కలిసిన మాజీ మంత్రి శిద్దా

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని శనివారం నగరంలో ఆయన కార్యాలయంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పలు విషయాలు చర్చించుకున్నారు.

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్

ప్రజాశక్తి-చీరాల

హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలనా జడ్జి కె.మన్మథరావు శనివారం బాపట్ల జిల్లా పర్యటనకు వచ్చారు. చీరాల ఓడరేవులోని అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. భారతి, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, న్యాయమూర్తులు ఎం సుధా, షేక్ రెహనా, షేక్ రిషాద్ నాజ్, నరహరి శ్రీనివాసులు, చీరాల ఆర్డీవో పి.సరోజిని, తహసిల్దార్లు ప్రభాకర్, అశోక్ వర్ధన్ తదితరులు ఉన్నారు.

రైతుల అభ్యున్నతికి కృషి

- అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం
- కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. వై.ఎస్.ఆర్. రైతు దినోత్సవం స్థానిక కలెక్టరేట్‌లో శనివారం జరిగింది. వరుసగా నాలుగో ఏడాది డాక్టర్ వై.ఎస్ ఆర్. ఉచిత పంటల బీమా నగదు పంపిణీ కార్యక్రమాన్ని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమాన్ని రైతులంతా తిలకించేలా ప్రత్యక్ష ప్రసారాన్ని అధికారులు

చెక్కు అందజేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ఇక్కడ ఏర్పాటు చేశారు. తదుపరి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి చేతుల మీదుగా జిల్లాలోని 7,461 మంది రైతులకు పంటల బీమా కింద రూ 5.04 కోట్ల నగదును అందజేశారు. ముందుగా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన వై.ఎస్.ఆర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు, అధికారులు, నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి మాట్లాడుతూ రైతుల పక్షపాతి ప్రభుత్వంగా పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ మంతెన దశరథ మహారాజు, ఎఎంసి చైర్మన్ పి.ప్రసాద్, అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

జిపిఎస్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి

- ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలి- కలెక్టరేట్ వద్ద ఎపి సిపిఎస్ ఈఏ ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలోని ఉద్యోగులకు అమలవుతున్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని ఎపి సిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బత్తిని ప్రసాద్ డిమాండ్ చేశారు. పాత పెన్షన్ సాధనకై ప్రతిఘటన ధర్నా పేరుతో శనివారం స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బత్తిని ప్రసాద్ మాట్లాడుతూ గత పదేళ్ళుగా పాత పెన్షన్ కోసం ఉద్యమిస్తున్న ఉద్యోగుల ఆశలను నీరుగార్చేలా ప్రస్తుత ముఖ్యమంత్రి తాను ప్రతిపక్షంలో ఉండి 109 సార్లు హామీ ఇచ్చిన సిపిఎస్ రద్దు అంశాన్ని తుంగలో తొక్కి ఏ మాత్రం సహేతుకంగా కాని జిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాలనుకోవటం దుర్మార్గమైన చర్యని ఎపి సిపిఎ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిలర్ బొడ్డు శ్రీనివాసులు తెలిపారు. పాత పెన్షన్ విదానాన్ని సాధించుకునే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎపి సిపిఎస్ ఈఏ జిల్లా గౌరవాధ్యక్షులు డి.సీతారామయ్య, జిల్లా మహిళాధ్యక్షురాలు ఎల్.రాగ స్రవంతి, జిల్లా సహాధ్యక్షులు అశోక్ రెడ్డి, దామా నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్ల సత్యనారాయణ, అదనపు ప్రధాన

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

కార్యదర్శి నూతలపాటి మార్క్, ఆర్థిక కార్యదర్శి ఏవి సుబ్బయ్య, కార్యవర్గ సభ్యులు, సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ధర్నా సిఐటియు మద్దతు

సిపిఎస్, జిపిఎస్‌లను రద్దు చేసి పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు సిఐటియు జిల్లా కమిటీ మద్దతు తెలియజేసింది. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, నగర కార్యదర్శి టి.మహేష్ లు ఈ పాల్గొన్నారు. యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వర్లు ధర్నాకు మద్దతు తెలియజేశారు.

రైతులకు పరిహార నిధుల చెక్కులు అందజేత

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వ్యవసాయానికి అధిక ప్రాధాన్యమిస్తూ సాగులో అన్ని దశలలోనూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని సంయుక్త కలెక్టర్ కె. శ్రీనివాసులు తెలిపారు. డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా పథకంలో భాగంగా 2022 ఖరీఫ్ లో పంటలు నష్టపోయిన రైతులకు పరిహార నిధులను రైతుల ఖాతాలలో జమ చేయడానికి శనివారం ప్రకాశం భవనంలోని స్పందన హాలులో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. జెసితో తోపాటు జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, ఒడా ఛైర్మన్ ఎస్. మీనా కుమారి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడారు. అనంతరం రైతులకు

చెక్కును అందజేస్తున్న జేసీ

పంటల బీమా పరిహార చెక్కును అందించారు. కొండపి మండలానికి చెందిన వేముల వెంకట ప్రసాద్ అనే రైతును జెసి, జడ్పీ ఛైర్‌పర్సన్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఏపిఎంఐపి పీడీ పివి రమణ, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ ప్రేక్షక పాత్ర

ఎస్‌ఎఫ్‌ఐ ఒంగోలు నగర కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సెలవు దినాలలో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై విద్యా శాఖ ప్రేక్షక పాత్ర వహిస్తుందని ఎస్‌ఎఫ్‌ఐ ఒంగోలు నగర కమిటీ నాయకులు విమర్శించారు. సెలవు దినాలలో తరగతులు నిర్వహిస్తున్న ఒంగోలులోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలను ఎస్‌ఎఫ్‌ఐ ఒంగోలు నగర నాయకులు మూసివేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంగోలు నగరంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు సెలవు దినాలలో కూడా క్లాసులు నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులకు మానసిక ఉల్లాసం లేకుండా మార్కులు, ర్యాంకులు పేరుతో యంత్రాలుగా మారుస్తున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడవకముందే సెలవులను కూడా ఇవ్వకుండా తరగతులు నిర్వహించడం దుర్మార్గమైన చర్యని తెలిపారు. .సంబంధిత అధికారులు ఈ విద్యాసంస్థల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదన్నారు. ఈ వైఖరిని చూస్తుంటే కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల కనుసన్నల్లో విద్యాశాఖ నడుస్తున్నట్లుగా ఉందన్నారు. ఎప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వీరాస్వామి, వెంకటేష్ ఒంగోలు నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న చుండూరి రంగారావు

25న రైతు కూలీ సదస్సు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్థానిక మల్లయ్య లింగం భవనం నల్లూరి అంజయ్య మీటింగ్ హాలులో ఈనెల 25న నిర్వహించే రైతు కూలీ సదస్సును జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు పిలుపునిచ్చారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు దేశంలోని రైతులను వ్యవసాయ కూలీలను చేసే మోసాల పై చైతన్యం కలిగించేందుకు ఈనెల 25వ తేదీన సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలోని రైతాంగం ,కూలీలు ,మధ్యతరగతి ప్రజలు ,పట్టణ ప్రాంత చిరు వ్యాపారులు, పేదలు అప్రమత్తమై బిజెపి వంచనలకు చెక్ పెట్టాలని పిలుపునిచ్చారు. ఈనెల 25న నిర్వహించే సదస్సులో ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.హనుమా రెడ్డి, ఆచార్య రంగా కిసాన్ భవన్ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు నాగరాజు, అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిందితుడిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణం, ఇందిరా కాలనీకి చెందిన షేక్ ఖాదర్‌వలిపై శుక్రవారం రాత్రి అకారణంగా దుర్భాషలాడి దాడికి పాల్పడిన కాసుల చిన చినగురయ్యపై రౌడిషీట్ ఓపెన్ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని కనిగిరి పట్టణ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు శనివారం పోలీసులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఖాదర్‌వలిని, అతని కుటుంబసభ్యులను దూషించటమే కాకుండా వెంటబడి దాడిచేయటం దారుణమన్నారు. నిందితుడిపై వెంటనే చర్యలు చేపట్టకపోతే ఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పిసి కేశవరావు, షేక్ ముంతాజ్, కె రత్తమ్మ, బి ఆదిలక్ష్మి, పి నాగమల్లేశ్వరి, కె శాంతకుమారి, కె వెంకటమ్మ, కె ప్రసన్న పాల్గొన్నారు.

ఎస్ఐకి అర్జీ ఇస్తున్న దృశ్యం

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఐద్వా నేతలు

హింసపై పోరుయాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కనిగిరి

జులై 28 నుంచి ఆగస్ట్ 9 వరకు జరిగే హింసపై పోరుయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సుందరయ్య భవనంలో కరపత్రాలను ఐద్వా నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఐద్వా పట్టణ కార్యదర్శి కె.లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న హింస పట్ల ఉదాసీనంగా ఉన్నాయన్నారు. మహిళలు ప్రజాతంత్ర వాదులతో కలిసి పోరాడాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఉమా మహేశ్వరి, ఐద్వా నాయకులు వరలక్ష్మి, శాంతకుమారి, కె.వెంకటమ్మ, రత్తమ్మ, మల్లేశ్వరి, ముంతాజ్, ఎలీసమ్మ పాల్గొన్నారు.